

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్లగొండ- సూర్యాపేట
యాదాద్రి భువనగిరి

NALGONDA - SURYAPET
yADADRI BHUVANAGIRI

బుధవారం, 08 జనవరి 2025


## జిల్లాలో చైనా మాంజా వాడకం నిషేదం

**నిబంధనలు విరుద్ధంగా విక్రయించిన వినియోగించిన చర్యలు తప్పవు ప్రజలకు మరియు జంతువులకు ప్రమాదం వాటిల్లే అవకాశం జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్**

నల్గొండ జనవరి 7 (ప్రజా జ్యోతి):

చైనా మాంజా పతంగులకు వాడి పడేయడం వలన ప్రజలకు మరియు జంతువులకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉంటుంది అని రాబోయే సంక్రాంతి సందర్భంగా జిల్లాలో చిన్నపిల్లలు,పెద్దలు సరద కొరకు ఎగరవేసే పతంగులకు నైలాన్,సింథటిక్ తో తయారు చేసిన చైనా మిగతా 2లో..



# పాము, కుక్కకాటు వల్ల ఏ ఒక్కరూ చనిపోవద్దు

## అందుకు ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలి

వారికి సరైన వైద్య చికిత్స అందించాలి

పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలి

## గ్రామాలలో అవగాహన కల్పించాలి

- ఎట్టి పరిస్థితుల్లో కుక్కలు, కోతులను చంపవద్దు
- మాతా, శిశు మరణాలు సంభవించకుండా దృష్టి సారించాలి
- కలెక్టర్ ఇలా త్రిపాఠి
- ఉత్తమ సేవలు అందించిన వెలిమినేడు, అడవిదేవులపల్లి వైద్యాధికారును అభినందించిన కలెక్టర్
- పదివేల రూపాయల నగదు బహుమతిని అందిస్తామని వెల్లడి

నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి: పాముకాటు, కుక్కకాటు వల్ల ఎవరు చనిపోకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి వైద్యాధికారులు, పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆమె ఉదయాదిత్య భవన్ లో పారిశుధ్యం, ఆరోగ్య విషయాల పై వైద్య ఆరోగ్యశాఖ, పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఇటీవల కాలంలో పాముకాటు, కుక్క కాటుకు గురయ్యే వారి సంఖ్య పెరుగుతున్నదని, దీనికి కారణాలను విశ్లేషిస్తే ముఖ్యంగా గ్రామాలలో ఆహార పదార్థాలు ఎక్కడపడితే అక్కడ పడేయడం వల్ల కుక్కలు పెరిగిపోయి ఆహార పదార్థాల కోసం ప్రజలపై దాడి చేసే పరిస్థితి వస్తుందని, అందువలన పారిశుద్ధ్య లోపం మిగతా 2లో..








# ట్రాఫిక్ సమస్యలు తీరేనా..!

## కనుమరుగవుతున్న ప్రధాన రహదారి

- వ్యాపారం మోజులో రహదారి ని ముసేస్తున్న దుకాణాలు, తోపుడుబండ్లు
- పట్టించుకోవాల్సిన అధికారులు ఎక్కడ..?
- పురపాలక,పోలీస్ శాఖ సంయుక్త బాధ్యతలు నిర్వర్తించేనా.?

హుజూర్ నగర్ జనవరి 07 (ప్రజా జ్యోతి) ఇందిరా సెంటర్,గాంధీ పార్క్, కొత్త బస్టాండ్ సమీపంలో ఎలాంటి ట్రాఫిక్ సిగ్నల్స్ సూచికలు లేకపోవడంతో నిత్యం ట్రాఫిక్ కు అంతరాయం వాటిల్లుతుంది. తద్వారా అనేక యాక్సిడెంట్లకు మూలం అవుతుంది. ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాల్సిన పురపాలక, పోలీస్ శాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాల్సిన సంబంధిత మిగతా 2లో..

పట్టణంలో రోజురోజుకి ట్రాఫిక్ సమస్య ప్రధాన సమస్యగా తయారైంది.నివారించాల్సిన అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్టుగా వ్యవహరించడం తో పట్టణ వాసులకి ఈ సమస్య ప్రశ్నార్థకంగా మారింది.హుజూర్నగర్ పట్టణం రోజు రోజుకి అభివృద్ధి చెందుతూ ఉండడంతో చుట్టుపక్కల గ్రామల మండలలా ప్రజలు ఏదో ఒక పని మీద నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు.
ఇందులో భాగంగా పొట్టి శ్రీరాములు సెంటర్ నుండి లింగగిరి బైపాస్ వరకు రోడ్లకు ఇరువైపులా దుకాణదారులు రోడ్లపై వ్యాపారాలు సాగించడంతో అనేక రకాలుగా ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయి.

## వైభవంగా శ్రీ ఆది మహా విష్ణు బ్రహ్మోత్సవాలు ప్రారంభం

- శాస్త్రోక్తంగా అంకురార్పణం
- జనవరి 8 నుంచి 11 వరకు బ్రహ్మోత్సవాలు
- 10 న వైకుంఠ ఏకాదశి,ఉత్తర ద్వారం దర్శనం

చౌటుప్పల్, జనవరి 7 (ప్రజాజ్యోతి ):



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారంలో గల శ్రీ ఆదిమాహా విష్ణు దేవస్థానం లో మంగళవారం శ్రీవారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. 9వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా తొలిరోజు పురోహితులు శ్రీనివాస్ శర్మ ఆధ్వర్యంలో సాయంత్రం 6:30 ని. లకు శ్రీ విష్ణు సహస్ర నామ పారాయణం, ప్రతిష్ట ఉత్సవ అనుజ్ఞ, శత్రువేద విన్నపం, వాసుదేవ పుణ్యహా వాచకం, తదితర కార్యక్రమాలు మిగతా 2లో..





## వైభవంగా శ్రీ ఆది మహా విష్ణు బ్రహ్మోత్సవాలు ప్రారంభం

మొదటిపేజీ తరువాయి..

చేపట్టారు. మహారాజ పోషకులు శ్రీ ఆది మహా విష్ణు దేవాలయం రాజగోపురం మహాదాత బొక్క భీమ్ రెడ్డి – మంజుల దంపతులు అంకురార్పణ కార్యక్రమం లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

– ప్రతిష్టా కార్యక్రమాల వివరాలు

8 న ఉదయం అగ్నిప్రతిష్ట, సాయంత్రం 6.30ని. ల కు ధ్వజాహారోనాం

9న ప్రతిష్ట హెూమములు, సాయంత్రం మహా సుదర్శన్ హెూమం.

10 న వైకుంఠ ఏకాదశి ఉదయం 8.12ని. లకు రాజగోపుర శిఖర ప్రతిష్ట, ఉదయం 11గం. స్వామివారి ఎదురుకోళ్లు. మధ్య : అభిజిత్ ముహూర్తంలో (12.4ని. నుండి ) స్వామివారి కళ్యానోత్సవం.

11 న ఉదయం 8.30ని. మహాపూర్ణహుతి, చక్ర తీర్థం, స్వామివారి వేద సభ కార్యక్రమాలు ఉంటాయని శ్రీ ఆది మహావిష్ణు దేవాలయ కమిటీ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి, అర్చకులు శ్రీనివాస్ శర్మ వెల్లడించారు.

**భక్తులకు అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు :**
**- దేవాలయ కమిటీ చైర్మన్ వరకాంతం జంగారెడ్డి**

ఉత్తర ద్వారం దర్శనం, స్వామి వారి కళ్యాణం మహెూత్సవాన్ని తిలకించడానికి రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బారికేడ్లు ఏర్పాటు చేసి వరుస పద్ధతిలో అనుమతిస్తున్నామన్నారు. రాకపోకలకు ఇబ్బందులు లేకుండా పార్కింగ్ నిర్వహించడం జరిగిందన్నారు.

## జిల్లాలో చైనా మాంజా వాడకం నిషేదం

మొదటిపేజీ తరువాయి..

మంజా వాడి పడేయడం వలన ప్రజలకు, పక్షులకు ప్రమాదాల వాటిల్లే అవకాశాలు ఉన్నాయని జిల్లా ఎస్పి ఒక ప్రకటనలో తెలిపారు.కావున జిల్లాలో చైనా మాంజా విక్రయాలు, వినియోగాల పైన ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందనీ,ఎవ్వరయిన నిలువ ఉంచిన, తయారుచేసిన, అమ్మిన, అమ్మడానికి ఎవ్వరయిన ప్రోత్సహించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడునని తెలిపారు. చైనా మాంజను పతంగులకు వాడి బయట పడేసినట్లయితే అవి చెట్లకు, ఎలక్రిక్ తీగలకు తగిలి వేలాడి ప్రజలకు మరియు జంతువులకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని ఈ మాంజా తగిలి కొన్ని ప్రాంతాలలో ప్రమాద సంఘటనలు చోటుచేసుకున్నాయని తెలిపారు. కావున విక్రయదారులు ఎవ్వరయిన చైనా మంజా నిలువచేసిన, అమ్మిన, వాడిన డయల్ 100 కి గాని సమీప పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించగలరని వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడునని తెలిపారు.

## ట్రాఫిక్ సమస్యలు తీరేనా..!



మొదటిపేజీ తరువాయి..

అధికారులు ఎక్కడ అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. పాదాచారుల కోసం ఏర్పాటుచేసిన ఫుట్ పాత్ లు కనుమరుగైన మున్సిపల్ శాఖ అధికారులు ఎందుకు సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవడం లేదంటూ మండిపడుతున్నారు. ఇప్పటికైనా ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

**పట్టణంలో రోజురోజుకి ట్రాఫిక్ సమస్య పెరుగుతుంది.**
**సోమ గాని నరేందర్ (ఓయూ జేఏసీ నేత)**



పురపాలక, పోలీస్ శాఖ సంయుక్తంగా ఈ సమస్యను పరిష్కరించాల్సింది పోయి ఎవరికి వారు ఏమి పట్టినట్టుగా వ్యవహరిస్తు న్నారు. దీనిపై అధికారులు స్పందించి ట్రాఫిక్ సమస్యలను నివారించాలి.

**త్వరలోనే పరిష్కరిస్తాం..**
**శ్రీనివాస్ రెడ్డి (మున్సిపల్ కమిషనర్ )**



పట్టణంలో నెలకొని ఉన్న ట్రాఫిక్ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తాం. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూస్తాం. రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటాం. సంక్రాంతి పండుగ అనంతరం పోలీస్ శాఖ వారి సహకారంతో ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపడతాము.

## పాము, కుక్కకాటు వల్ల ఏ ఒక్కరూ చనిపోవద్దు

మొదటిపేజీ తరువాయి..

లేకుండా పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ విషయమై గ్రామస్థాయిలో పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. వీటితోపాటు, మాతా శిశు మరణాలు సంభవించకుండా తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలపై దృష్టి సారించాలని అన్నారు. అలాగే ప్రజలు పాముకాటుకు, కుక్క కాటుకు గురికాకుండా గ్రామాలలో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో కుక్కలను చంపకూడదని, కోతులను చంపవద్దని, ఊరికి దూరంగా వదిలిపెట్టేలా మున్సిపాలిటీకి అప్పగించాలని చెప్పారు. కోతులను జిల్లా అటవీ శాఖ అధికారులకు సమాచారం అందిస్తే వారు వాటిని తీసుకువెళ్లి అడవిలో వదిలి వేస్తారని చెప్పారు. వీటితోపాటు, గ్రామస్థాయిలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని, డాక్టర్లు సమయానికి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలకు హాజరై ప్రజలకు అందుబాటులో ఉండాలని, నిరుపేదలకు మంచి వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన వెలిమినేడు, అడవిదేవులపల్లి వైద్యాధికారులకు ఆమె అభినందనలు తెలియజేస్తూ ఇలా



పని చేసిన డాక్టర్లకు పదివేల రూపాయల నగదు బహుమతి ని ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ నగదును రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ద్వారా అందజేస్తామని వెల్లడించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిసిహెచ్ఎస్ డాక్టర్ మాతృ, జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, డిప్యూటీ డిఎంహెచ్వోలు, ఎంపీడీవోలు, మండల వైద్యాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలి

### కలెక్టర్ ను కలిసిన టిఎన్జీవో నాయకులు

నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:
పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు మురళి, కార్యదర్శి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షులు ఎస్.కె. కాసిం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ త్రిపాఠి ని కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. వివిధ కారణాలతో సెలవులపై వెళ్లి నేటికీ విధుల్లో జాయిన్ కానీ 103 మంది పంచాయతీ కార్యదర్శులను విధుల్లో చేర్చుకోవాలని కోరినట్లు తెలిపారు. అంతేకాకుండా 23 మంది పంచాయతీ కార్యదర్శిల రెగ్యులేషన్ విషయాన్ని కూడా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. విషయంపై స్పందించిన కలెక్టర్ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. కలెక్టర్ ను కలిసిన వారిలో జిల్లాపంచాయతీ కార్యదర్శుల కార్యదర్శి సతీష్, కోశాధికారి గీతాంజలి గౌడ్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మె తాత్కాలికంగా వాయిదా





*గత నెల 10వ తేదీ నుండి 06 వరకు 28 రోజులు కొనసాగిన సమ్మె

*ఏఓ మరియు జిల్లా విద్యా శాఖ అధికారి కి సమాచారం విధుల్లో చేరుతున్నామని

* జిల్లా సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం

**నల్గొండ జనవరి 7(ప్రజా జ్యోతి)** తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం నల్గొండ తరుపున సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మె తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్టు కలక్టరేట్ కార్యాలయంలో ఏఓ కి మరియు జిల్లా విద్యా శాఖ అధికారి కి సమాచారం అందించి విధుల్లో చేరుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని విభాగాల ఉద్యోగులకు మరియు పత్రికా ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులకు, పోలీస్ శాఖ,అన్ని రకాల ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులకు, ప్రజాసంఘాల నాయకులకు గత నెల 10వ తేదీ నుండి ఈ నెల 06 వరకు 28 రోజులు కొనసాగిన నిరవధిక సమ్మెకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం, తేదీ. 06.01.2025 ప్లానింగ్ బోర్డ్ కమిషన్ చైర్మన్ చిన్నా రెడ్డి మరియు ఎమ్మెల్సీ ,ప్రొఫెసర్ కోదండరాం ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తో తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం చర్చలు జరిపింది.పే స్కెల్ అమలు గురించి కేబినెట్ సబ్ కమిటీ లో అతి తొందరలోనే నిర్ణయం తీసుకుంటుంది అని హామీ ఇచ్చారు.ఆర్థికేతర అంశాలు వెంటనే విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ మరియు స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ తెలంగాణ కి పంపించి ఆమోదయోగ్యం అయ్యేలా చేస్తాం అని తెలిపారు. కావున టి ఎస్ ఎస్ యు ఎస్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ప్రభుత్వంపై దృఢమైన విశ్వాసంతో ఈ నిరవధిక సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తూ,వి రమిస్తున్నామని తెలియజేస్తున్నాము. మీరు ఇచ్చిన స్ఫూర్తితో రానున్న రోజుల్లో మా యొక్క డిమాండ్ల సాధనలో ముందుకు నడుస్తామని తెలియజేసుకుంటున్నాం. సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం నల్గొండ: అధ్యక్ష కార్యదర్శులు మోలుగూరి కృష్ణ బొమ్మగానీ రాజు కొండ చంద్రశేఖర్,కంచర్ల మహేందర్ క్రాంతి కుమార్, ఎం నీలాంబరి, గుమ్మల మంజులారెడ్డి,స్వప్న,సుజాత,రాజేశ్వరి, యాట వెంకట్ , బొజ్జ అంజయ్య, చిలకమర్రి నాగభూషణాచారి, బంటు వెంకటేశ్వర్లు, వేముల నాగయ్య, మాదగోని ధనలక్ష్మి, కారింగు జానయ్య, ఇటుకాల రమేష్, భూస రాజు వెంకట్, చందపాక నాగరాజు, మొయిజ్ ఖాన్, భిక్షం, భిక్షమా చారి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన ఉండాలి

* ఎస్ఐ చలికంటి నరేష్



**గరిడేపల్లి,జనవరి 07(ప్రజా జ్యోతి):** ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాల పట్ల అవగాహన కలిగి ఉండాలని గరిడేపల్లి ఎస్ఐ చలికంటి నరేష్ అన్నారు.జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా మంగళవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి పోలీస్ స్టేషన్లో అవగాహన సదస్సు అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు.రోడ్డు భద్రత నియమాలను సరిగా పాటించకపోవడం వల్ల తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలని కోరారు.వాహనం నడిపేటప్పుడు సెల్ ఫోన్ మాట్లాడకుండా వాహనాన్ని నడపాలని, పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని, వాహనాలు ఇచ్చిన వారినే బాధ్యులుగా పరిగణిస్తామని తెలిపారు.

## హెల్మెట్ ధరించండి ప్రాణాలు కాపాడుకోండి

* ఎస్సై అజయ్ కుమార్.




**నడిగూడెం : జనవరి 7 ,ప్రజా జ్యోతి:** సూర్యాపేట జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ఆదేశాల మేరకు జాతీయ రోడ్డు భద్రతా ఉత్సవాలు జనవరి ఒకటవ తారీఖు నుంచి 31 వరకు నిర్వహిస్తున్నట్లు ఎస్సై అజయ్ కుమార్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో గల బస్టాండ్ సెంటర్ వద్ద వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలు గూర్చి సూచనలు చేశారు. ప్రతి ప్రతి పౌరుడు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని, హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేయరాదని, మద్యం సేవించి వాహనం నడప రాదని, మైనర్లు వాహనం నడిపి, ప్రమాదం సంభవించినచో తల్లిదండ్రులు బాధ్యత వహిస్తారని, రాంగ్ రూట్లో వెహికల్స్ నడప రాదని, వాహనదారులు తప్పకుండా తమ వెహికల్ కు నెంబర్ ప్లేట్ కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ జగన్, పోలీసు సిబ్బంది తోపాటు వాహనదారులు పాల్గొన్నారు.

## ఆటోను ఢీ కొట్టిన ద్విచక్ర వాహనదారుడికి తీవ్ర గాయాలు

**నాంపల్లి,జనవరి, 07 (ప్రజా జ్యోతి):** మద్యం సేవించి ద్విచక్ర వాహనాన్ని నడుపుతూ ఎదురుగా వచ్చే ఆటోను ఢీకొట్టడంతో వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన మంగళవారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మండల కేంద్రంలోని స్థానిక ప్రధాన రహదారిపై సాయంత్రం ఎదురుగా వస్తున్న ఆటోను చింతపల్లి మండలానికి చెందిన రాము అనే వ్యక్తి నాంపల్లికి ద్విచక్ర వాహనంపై మద్యం సేవించి వస్తున్న వాహనదారుడు ఆటోను ఢీకొనడంతో తీవ్రంగా గాయాలైనట్లు తెలిపారు. వెంటనే స్థానికులు 108కు ఫోన్ చేయగా వ్యక్తిని నాంపల్లి ప్రభుత్వ హాస్పిటల్లో చేర్పించారు. గాయలైన వ్యక్తి కుటుంబ సభ్యులకు సమాచారం తెలిపారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్నట్లు తెలిపారు.



## గిరిజన లంబాడిలకు న్యాయం చేయండి

* ఎంపీటీసీ,ఎంపీపీ,జడ్పీటిసి స్థానాల్లో లంబాడీలకు రిజర్వేషన్ కల్పించండి
* ఎంపీడీవో ఎంపీవో లకు వినతిపత్రం అందజేత
* మండల కాంగ్రెస్ పార్టీ లంబాడి నాయకులు



**గరిడేపల్లి,జనవరి 07(ప్రజా జ్యోతి):** ఎంపీటీసీ,ఎంపీపీ,జడ్పీటిసి స్థానాల్లో లంబాడీలకు రిజర్వేషన్ కల్పించి గిరిజన లంబాడీలకు న్యాయం చేయాలంటూ ఎంపీడీవో, ఎంపీవో లకు వినతి పత్రం మండల కాంగ్రెస్ పార్టీ లంబాడి నాయకులు అందజేశారు. మంగళవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల ఎంపీడీవో కార్యాలయం ఎంపీడీవో ఎంపీఓ లకు 50 సంస్థాన్ నుండి ఎస్సి షెడ్యూల్ లంబాడిలు ఎంపీటీసీ ఎంపీపీ జడ్పిటిసి రిజర్వేషన్ రావటం లేదని మాకు కూడా రిజర్వేషన్ కల్పించాలని కోరారు. సీత్ల తండా గ్రామ శాఖ అధ్యక్షుడు గుగులోతు వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగరాజు నాయక్,జగ్గు నాయక్, రామకోటి నాయక్,మిట్ట నాయక్, సైదా నాయక్,వెంకటేష్ నాయక్, అమ్మడ తదిపరులు పాల్గొన్నారు.

## బిజెపి కార్యాలయంపై కాంగ్రెస్ దాడి పిరికి పంద చర్య : అశోక్ గౌడ్.




**రాజాపేట, జనవరి 7 (ప్రజా జ్యోతి)** బిజెపి రాష్ట్ర కార్యాలయం పై, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, బిజెపి నాయకుల పై దాడి చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రాజాపేట మండల కేంద్రంలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజపేట పట్టణ బిజెపి అధ్యక్షులు సాధనబోయిన శంకర ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్కూరి అశోక్ గౌడ్ మాట్లాడుతూ బీజేపీ రాష్ట్ర కార్యాలయం కాంగ్రెస్ దాడిని పిరికి పంద చర్య గా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మేకల రమేష్, గవ్వల సిద్దేశ్వర్, పబ్బోజు శ్రీధర్, బీరప్ప, కోయ ఉపేందర్, శ్రీహరి, చిందం వేణు, శ్రీహరి, సంగెం వేణు, వెంకటేష్, గణేష్ నాయక్ , రంగ నరేష్ గౌడ్, పోంచగల్ల బాబు ,నాగపురి బాబు తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## గ్రామాల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం

**గరిడేపల్లి,జనవరి 07(ప్రజా జ్యోతి):** గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి, మాజీ ఎంపీపీ పైడిమర్రి రంగనాథ్ తెలిపారు. మండల పరిధిలోని పాత అప్పన్నపేట గ్రామంలో ఐదు లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్డు పనులను మంగళవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలకు కనీస వసతుల కల్పన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అనేక పథకాలను అమలు చేస్తుందని తెలిపారు. ప్రజలు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గత పది సంవత్సరాలుగా కెసిఆర్ కుటుంబ పాలనతో విసిగిపోయిన తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రజా పాలన అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అప్పన్నపేట గ్రామం మాజీ సర్పంచ్ ఎడవల్లి చంద్రారెడ్డి తో పాటు పలువురు మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.





## కష్టపడ్డా కార్యకర్తకు సరైన గుర్తింపు

* పందిరి వెంకటరెడ్డి.

**నడిగూడెం, జనవరి 7, ప్రజా జ్యోతి:** కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు లభిస్తుందని నడిగూడెం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పందిరి వెంకటరెడ్డి అన్నారు. కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా ఎన్నికైన నడిగూడెం గ్రామానికి చెందిన వేపూరి తిరుపతమ్మ సుదీర్ లను కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మంగళవారం శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సుధీర్ పార్టీ కొరకు పనిచేసిన శ్రమ వృధా కాలేదన్నారు. కష్టపడి పని చేసి వ్యక్తిని గుర్తించి చైర్మన్ పదవి అప్పగించిన రాష్ట్ర మంత్రివర్యులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సన్మానించిన వారిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎలక వెంకటరెడ్డి,దున్న లింగయ్య, దున్నా పద్మ, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహేష్, సమద్, శ్రీకాంత్, శ్రీరామ్, రాహుల్, నరేష్, బంధువులు మహేష్,మధు,గోపి,సాయి, రాజా తదితరులు ఉన్నారు.

## దీర్ఘకాలిక నొప్పి నిర్వహణపై ఫిజియోథెరపీస్ట్ అవగాహన

* ఎంఈఓ ఛత్రు నాయక్



**గరిడేపల్లి,జనవరి 07(ప్రజా జ్యోతి):** దీర్ఘకాలిక నొప్పి నిర్వహణపై ఫిజియోథెరపీస్ట్ అవగాహన నిర్వహించినట్లు ఎంఈఓ ఛత్రు నాయక్ తెలిపారు. మంగళవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలోని మండల విద్యా వనరుల కేంద్రం నందు ప్రముఖ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, ప్రిన్సిపాల్ లకు,ప్రత్యేక అధికారికి ఫిజియోథెరపిస్ట్ మహేష్ అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ఎంఈఓ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిజియోథెరపిస్ట్లు కీలక పాత్ర పోషిస్తున్నారని,దీర్ఘకాలిక నొప్పి నిర్వహణలో ఇది చాలా సవాలుతో కూడిన వృత్తి,దీనికి నిరంతరం జ్ఞానం మరియు నైపుణ్యం నవీకరణ అవసరమన్నారు.ఇలాంటి వర్క్‌షాప్‌లు విద్యార్థులకు మరియు అధ్యాపకులకు ఈ రంగంలోని ప్రఖ్యాత నిపుణులతో పరస్పరం సంభాషించడానికి మరియు వారికి అపారమైన అభ్యాస అవకాశాలను అందిస్తాయన్నారు.ప్రతి పాఠశాలలో అమలు చేయవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్ లు తదితరులు పాల్గొన్నారు.

## టీఆర్టీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 07(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ నూతన సంవత్సర క్యాలెండర్ ను డీఈఓ అశోక్ మంగళవారం కలెక్టరేట్ లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని అన్నారు.పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో క్వాలిటి కోఆర్డినేటర్ జనార్ధన్,టీఆర్టీఎఫ్ జిల్లా అధ్యక్షులు గులాం జహంగీర్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సతీష్ కుమార్,రాష్ట్ర కార్యదర్శి వల్కి గురువయ్య,జిల్లా నాయకులు కరుణాకర్,సీహెచ్.ప్రదీప్ కుమార్,ఏ.నరేష్,వాసు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ, విద్యారంగా, సామాజిక సమస్యలపై పోరాటమే ఎజెండా

* విద్యా, వైద్యం ప్రభుత్వ రంగంలోనే ఉండాలి
* కేంద్రం బడ్జెట్ లో విద్యకు పది శాతం నిధులు కేటాయించాలి
* ఎమ్మెల్సీగా ఉపాధ్యాయ, ఉద్యోగుల గొంతుకగా పనిచేశా
* ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నల్గొండ నుంచి హైదరాబాద్ వరకు పాదయాత్ర చేశా
* ఎమ్మెల్సీ నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎన్నికల యూటీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి



**కోదాడ టౌన్ ,జనవరి 7 (ప్రజా జ్యోతి):** ఉపాధ్యాయ విద్యారంగా సామాజిక సమస్యలపై శాసనమండలిలో నిరంతరం పోరాటమే తన ఎజెండా అని ఖమ్మం,వరంగల్, నల్గొండ ఉపాధ్యాయ ఎన్నికల యుటిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం కోదాడ పట్టణంలోని యుటిఎఫ్ కార్యాలయంలో జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్సీగా తన పోరాటంతోనే ఉపాధ్యాయ ఉద్యోగులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు పరిష్కారమయ్యాయన్నారు. ఉపాధ్యాయ ఉద్యమాలు బలంగా ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. మరొకసారి తనను ఎమ్మెల్సీగా గెలిపిస్తే శాసనమండలిలో ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తానన్నారు. విద్య వైద్యం ప్రభుత్వ రంగంలోనే ఉండాలని కేంద్ర బడ్జెట్ లో విద్యకు 10 శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రీ ప్రైమరీ స్కూల్స్ ఏర్పాట్లకు 500 కోట్లు గ్రాంట్ గా కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలన్నారు .మధ్యాహ్న భోజన కార్మికుల రేట్లు పెంచాలన్నారు. దీర్ఘకాలికంగా ఈ కుబేర్ లో పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే ప్రభుత్వం చెల్లించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. తనకు ఉపాధ్యాయులు అంతా మద్దతు ఇచ్చి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ పౌర స్పందన వేదిక జిల్లా అధ్యక్షులు ఆర్ ధన మూర్తి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే మంగ, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, కే జ్యోతి, పాండురంగ చారి తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం నాల్గవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 07(ప్రజాజ్యోతి):** జనవరి 25 నుండి 28 వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరగనున్న సిపిఎం రాష్ట్ర నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి పిలుపునిచ్చారు. ఈరోజు ఎం వి ఎన్ భవన్ లో జరిగిన సిపిఎం టూ టౌన్ కమిటి సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయాలని కుట్రలు చేస్తుందని అన్నారు ఢిల్లీలో రైతాంగం పండించిన పంటకు మద్దతు ధర ఇవ్వాలని ఉద్యమాలు నిర్వహిస్తుంటే మోడీ పట్టించుకోకపోవడం దుర్మార్గం అన్నారు గత సంవత్సరం రైతు వ్యతిరేక నల్ల చట్టాలపై పోరాటాలు నిర్వహించిన సందర్భంలో ఇచ్చినటువంటి హామీలను అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు బిజెపి నాయకులు మహిళలను గౌరవించకపోను కించపరిచే విధంగా మాట్లాడటం దుర్మార్గమైన చర్య అని పేర్కొన్నారు బిజెపి మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్రేగిపోయి దేశంలోని ప్రజాస్వామ్యాన్ని అపాశ్యం చేసే విధంగా పరిపాలన కొనసాగిస్తూ రాజ్యాంగాన్ని రాజ్యాంగ మూల స్తంభాలను ధ్వంసం చేయాలని కుట్రపూరిత ఆలోచనలు చేస్తుందన్నారు అడుగడుగునా మతోన్మాద భావజాలాన్ని నిప్పుకొని అంబేద్కర్ని అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అవమానపరిచే విధంగా మాట్లాడుతున్న బిజెపి విధానాలపై పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు పట్టణ ప్రాంతాల్లోని పేదలకు ఇల్లు ఇళ్ల స్థలాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల సర్వే నిష్పక్షపాతంగా జరిపి అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు భూమిలేని పేదలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇచ్చే పథకాన్ని పట్టణ ప్రాంతాల్లోని పేదలకు కూడా అమలు చేయాలని అన్నారు.పట్టణంలోని అనేక వార్డుల్లో రోడ్ల మరమ్మతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని,అంతర్గత రోడ్లు సిసి రోడ్ల నిర్మాణాన్ని వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సిపిఎం రాష్ట్ర మహాసభలలో చర్చించి భవిష్యత్తు పోరాటాలకు రూపకల్పన చేస్తామని తెలిపారు.సిపిఎం టూ టౌన్ కమిటీ సభ్యులు బోళ్ల వెంకట్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం టూ టౌన్ కార్యదర్శి పిండిగ నాగమణి సిపిఎం టూ టౌన్ కమిటీ సభ్యులు బత్తుల వెంకన్న,ఉయ్యాల నగేష్ ముక్కెర్ల వెంకన్న కామ్రేడ్ శ్రీనివాస్ ఇరుగు రమణ తదితరులు పాల్గొన్నారు.

## దివిస్ కంపెనీ ఉదారత

**16 లక్షల సైన్స్ ల్యాబ్ పరికరాలు పాఠశాలలకు అందజేత**

**ఎంఈఓ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పంపిణీ**

**సంస్థాన్ నారాయణపురం, జనవరి 07, (ప్రజాజ్యోతి):** సంస్థాన్ నారాయణపురం మండలంలోని ఉన్నత పాఠశాలలకు చౌటుప్పల్ మండలంలోని దివిస్ కంపెనీ ఆధ్వర్యంలో 16 లక్షల విలువైన సైన్స్ ల్యాబ్ పరికరాలను అందజేశారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో ఎంఈఓ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, కేజీబీవీ, మోడల్ స్కూల్ పాఠశాలలకు సైన్స్ ల్యాబ్ పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా బీబీ కంపెనీ పాఠశాలలకు చేస్తున్న సహాయాల పట్ల ఎంఈఓ కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులకు ఈ పరికరాలు ఎంతో ఉపయోగపడతాయని వివరించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు ఈ సైన్స్ ల్యాబ్ పరికరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దివీస్ అధికారులు సాయి కృష్ణ, వెంకటేశ్వర్లు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మోడల్ స్కూల్, కేజీబీవీ పాఠశాలల ప్రిన్సిపాల్ లు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.






## వార్డ్ అధికారులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

* పెరుమాళ్ళ అన్నపూర్ణ చైర్పర్సన్

**సూర్యాపేట టౌన్,జనవరి 07(ప్రజాజ్యోతి):** సూర్యాపేట మున్సిపాలిటీ నందు నూతనంగా వొచ్చిన వార్డు అధికారులు తమ సేవలను పట్టణ ప్రజల కొరకు ఉపయోగించి పట్టణాన్ని అభివృద్ధి పథంలో ఉంచాలి అని మున్సిపల్ ఛైర్మెన్ శ్రీమతి.పెరుమాళ్ళ అన్నపూర్ణ,మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్ అన్నారు,మంగళవారం నాడు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపాల్టీ నందు నూతనంగా ప్రభుత్వము నియమించిన వార్డు అధికారుల ఒక్కరోజు ట్రయినింగ్ కార్యక్రమానికి హాజరు అయ్యి ట్రైనింగ్ నిర్వహించారు.కార్యాలయం నకు చెందిన సెక్షన్ అధికారులు వారి విభాగంలకు సంబంధించిన వార్డ్ అధికారులు చేయవలసిన పనుల గురించి ట్రయినింగ్ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఇ.ఇ. యం.కిరణ్,డిఇ సత్యారావు,సానిటరీ ఇన్స్పెక్టర్ సారగాండ్ల శ్రీనివాస్,ఆర్వో కళ్యాణి ,ఎ.ఇ.తిరుమలయ్య జూనియర్ అస్సిటెంట్లు ఎం.డీ.గౌసుద్దీన్, ఎస్.ఎస్.ఆర్.ప్రసాద్,ప్రభుకుమార్,ఇండ్ల మనోజ్,హెల్త్ అస్సిటెంట్ సురేష్,బూర సతీష్,వసుంధర తదితరులు పాల్గొన్నారు.

ప్రజాజ్యోతి

బుధవారం,8 జనవరి 2025

# నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

* ప్రజలకు సేవలు చేయాలని, తమ ప్రభుత్వం ఎల్లప్పుడు
* మున్సిపల్ చైర్మన్ బుర్రి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుమ్మల



**నల్గొండ జనవరి 7(ప్రజా జ్యోతి)** సెంటినరీ తెలుగు సెల్ఫ్ సపోర్టింగ్ బాప్టిస్ట్ చర్చ్, వై ఎం సి ఏ నూతన సంవత్సర క్యాలెండర్ ను మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంగళవారం మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నూతన సంవత్సరాన్ని ప్రణాళిక బద్ధంగా కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రజలకు సేవలు చేయాలని, తమ ప్రభుత్వం ఎల్లప్పుడు సేవా కార్యక్రమాలకు, అభివృద్ధి పనులకు సహకరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చర్చి సంఘ అధ్యక్షుడు టిఎస్ క్రిస్టఫర్, ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ పొలిటికల్ సెక్రటరీ పసల శౌరయ్య, వైఎంసిఏ రాష్ట్ర అధ్యక్షుడు టీఎస్ విలియమ్స్, పి యేలీషా, ఆశయ్య, రెవరెండ్ పాస్టర్ ప్రవీణ్ కుమార్, అనంద్ ప్రసాద్,నతనీయెల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణపై ఐఓసీఎల్ మాక్ డ్రిల్




**సూర్యాపేట రూరల్,జనవరి 07(ప్రజాజ్యోతి):** ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిధిలోని కాసరబాద సమీపంలో ప్రమాదాల నివారణపై మాక్ డ్రిల్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా డీఎస్పీ రవి, జిల్లా అగ్నిమాపక అధికారి కృష్ణారెడ్డిలు హాజరై మాక్ డ్రిల్‌ను పరిశీలించి మాట్లాడారు.ఆయిల్ పైప్ లైన్‌లు వెళ్లే గ్రామాల్లో ప్రమాదాలు చోటు చేసుకుంటే ఎలాంటి చర్యలు తీసుకోవాలో సిబ్బంది ప్రయోగాత్మకంగా వివరించారు.ప్రతి సంవత్సరం ఆయిల్ పైప్‌లైన్ వెళ్లే గ్రామాల ప్రజలకు,సిబ్బందికి అవగాహన కల్పించడం అవసరమన్నారు.ఐఓసీఎల్ ఇంచార్జ్ గోపాలకృష్ణ మూర్తి కూన మాట్లాడుతూ పారాదీప్-హైద్రాబాద్ పైప్‌లైన్ పరిధిలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు.సజాగ్ ప్రహారీ ప్రోత్సాహక పథకంపై వివరించారు.పైప్ లైన్ దొంగతనాలు,ఇతర నేర కార్యకలాపాలను నివారిం చేందుకు కృషి చేసిన సిబ్బందికి రివార్డులు అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీదేవి,ఐఓసీఎల్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

**చిలుకూరు జనవరి 7 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని సీతారాంపురం గ్రామ కు చెందిన లారీ డ్రైవర్ శ్రీనివాస్ చారి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందినాడు. ఈ సందర్భంగా గ్రామంకు చెందిన తోటి డ్రైవర్లు, ఓనర్లు, యువకులు, గ్రామ పెద్దలు మృతుడు కుటుంబం కు మంగళవారం మృతుడు భార్య, పిల్లలకు రూ. 45 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబం కు చెందిన శ్రీనివాస్ చారి కుటుంబంకు అండగా ఉంటామని అన్నారు. అనంతరం ఆయన చిత్రపటం పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పల్లా ఉపేందర్, గన్న అజయ్, గన్న ప్రవీణ్, సత్యనారాయణ, వీరయ్య, ఆది, నరేష్, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ సభలలో భూమిలేని కూలీల ఎంపిక చేయాలి

* రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రభుత్వానికి వక్తల సూచన
* ఏడాదికి 12 వేలు పక్కాగా ఇవ్వాలని డిమాండ్




**సంస్థాన్ నారాయణపురం, జనవరి 07, (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వం భూమిలేని వ్యవసాయ కూలీల ఎంపికను గ్రామసభల ద్వారా నిర్వహించాలని రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు డిమాండ్ చేశారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో మంగళవారం రౌండ్ టేబుల్ సమావేశం చింతకాయల నరసింహ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉపాధి హామీలో వంద రోజులు పని చేసిన కూలీల కుటుంబాలకు ఆధార్ కార్డు ఆధారంగా సంవత్సరానికి 12,000 రూపాయ లను ఇవ్వడానికి ఎంపిక చేస్తున్నట్లు వచ్చిన వార్తలపై ప్రభుత్వం స్పష్టమైన వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లబ్ధిదారులను తక్కువ చేసి చూపించే విధంగా చేపట్టిన ఈ విధానం సరి అయినది కాదన్నారు. గ్రామ సభలను ఏర్పాటు చేసి భూమిలేని వ్యవసాయ కూలీలను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా జాబ్ కార్డులు ఇవ్వాలని, కూలీలకు పని దినాలు పెంచాలని చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. ఉపాధి హామీలో సంవత్సరానికి 150 రోజులు పనులు కల్పించాలని, రోజుకు 600 రూపాయలు కూలి చెల్లించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గుంటోజు శ్రీనివాసాచారి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య యాదవ్, రైతు సంఘం జిల్లా నాయకులు తుమ్మల నర్సిరెడ్డి, పల్లె మల్లారెడ్డి, సురవి కృష్ణమూర్తి, గాజుల అంజయ్య ,కుక్కల అంజయ్య, బొడ్డుపల్లి లాలయ్య, బిఆర్ఎస్ నాయకులు శ్రీరాముల నరసింహ, చిలివేరు బిక్షం, వి యాదయ్య, మండల విశ్వనాథం, ఆరుట్ల మల్లయ్య, కే మల్లేష్, దోనూరు లక్ష్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అనంతగిరి తాసిల్దార్‌పై చర్యలు తీసుకోవాలి



**కోదాడ టౌన్, జనవరి 7 (ప్రజా జ్యోతి):** వారసత్వంగా ఉన్న భూమిని కుటుంబ సభ్యులకు సమాచారం లేకుండా దొంగచాటున పట్టా చేసిన అనంతగిరి తహసిల్దార్ హిమబిందుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అనంతగిరి మండలానికి చెందిన నెలకుర్తి ఉషారాణి కోదాడ ఆర్డిఓ సూర్యనారాయణను కోరుతూ వినతిపత్రం అందజేశారు.వివరాలకు వెళితే మండల పరిధిలోని గొండ్రియాల గ్రామానికి చెందిన నెల్లూరి వీరయ్యకు కొడుకు,కూతురు ఉన్నారు వీరయ్య గత నాలుగు సంవత్సరాల క్రితం చనిపోగా తనపై ఉన్న 12 ఎకరాల భూమిని ఆరు ఎకరాలు కూతురికి వచ్చేటట్లు వీలునామా రాశారు.అట్టి భూమిని అన్న తనకు తెలియకుండా పట్టా చేసేందుకు రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నాడనే విషయం తెలుసుకొని డిసెంబర్ 31 వ తారీఖున తన తండ్రి ఆస్తిలో నాకు వాటా ఉంటుందని తన ప్రమేయం లేకుండా తన తండ్రి ఆస్తిని ఎవరికి పట్టా చేయవద్దని అనంతగిరి తాసిల్దార్ కు ఫిర్యాదు అందజేశారు.కాగా జనవరి 02న సదురు తహసిల్దార్ హిమబిందు ఫ్యామిలీ మెంబర్స్ సర్టిఫికెట్లు నెలకుర్తి ఉషారాణిని సభ్యులుగా చేర్చి తనకు ఎలాంటి సమాచారం లేకుండా దొంగతనంగా నెల్లూరు వీరయ్య కొడుకు కొడుకుకు పట్టా చేసిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. లంచానికి లాలూచి పడి వారసురాలికి సమాచారం లేకుండా చేసిన పట్టాను రద్దుచేసి తండ్రి ఆస్తిని తనకు దక్కకుండా చేసిన తహసిల్దార్ హిమబిందుపై చట్టపరమైన చర్యలు తీసుకొని తన తండ్రి ఆస్తిని తనకు అప్పగించాలని ఆర్డీవో అనుకోరారు.



# వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ద పెట్టాలి

* జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 07(ప్రజాజ్యోతి):** మంచిగా చదివి సమాజం లో గుర్తింపు తెచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మంగళవారం తిరుమలగిరి మున్సిపాల్టీ పరిధిలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ రాబోయే పదవ తరగతి పరీక్షలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఇప్పటినుండే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఉపాధ్యాయులకి సూచించారు.పదవ తరగతి విద్యార్థులకి ఉదయం,సాయంత్రం ప్రత్యేకంగా స్టడీ అవర్స్ ఏర్పాటు చేయాలని అలాగే వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ద పెట్టాలని,చదువు లో వెనుకబడిన విద్యార్థులు కుంగి పోకుండా బాగా చదివి ఉత్తీర్ణులు అయ్యే విధంగా ప్రయత్నించాలని ప్రయత్నిస్తే ఏదైనా సాధ్యం అవుతదని సూచించారు.9 వ తరగతిలో కలెక్టర్ విద్యార్థుల తెలుగు చూచిరాత కాపీలలో రైటింగ్ మంచిగా రాస్తున్నారని మెచ్చుకున్నారు.పలువురు విద్యార్థులతో తెలుగు పాఠం చదివించగా విద్యార్థులు బాగా చదవటంతో అభినందించారు.గ్రౌండ్ లో మాక్ డ్రిల్ ప్రాక్టీస్ చేస్తున్న ఆరవ తరగతి విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటిస్తు మధ్యాహ్నం భోజనం మంచిగా పెడుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు.పాఠశాలలో ఏమైనా అత్యవసర సమస్యలు ఉంటే తెలియపర్చాలని ఉపాధ్యాయులకి సూచించారు.ఈ కార్యక్రమం లో యం ఈ ఓ శాంతయ్య,ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్,ఉపాధ్యాయులు దుర్గాప్రసాద్,నర్సయ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీసీ డిక్లరేషన్‌ను అమలు చేయాలి

* తహసిల్దార్‌కు వినతి పత్రం అందించిన బిజెపి ఓబీసీ మోర్చా నేతలు

**సంస్థాన్ నారాయణపురం, జనవరి 07, (ప్రజాజ్యోతి) :** కాంగ్రెస్ పార్టీ బిసి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బిజెపి ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు సుర్వి వెంకటేష్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సంస్థాన్ నారాయణపురం మండల తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కామారెడ్డి లో జరిగిన కాంగ్రెస్ బిసి డిక్లరేషన్ సభలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధిరామయ్యతో కలిసి బీసీ డిక్లరేషన్ ప్రకటించారన్నారు. అందులో చెప్పిన విధంగా బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు, బీసీ సబ్ ప్లాన్ అమలు, బీసీల సంక్షేమానికి ఐదేళ్లలో లక్ష కోట్లు కేటాయిస్తామని, ఎంబీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రత్యేక మంత్రిత్వ శాఖను నియమిస్తామన్నారు అని గుర్తు చేశారు. నిరుద్యోగులకు బ్యాంకు రుణాలు, వ్యవసాయ రంగంలో ప్రత్యేక నిధులు, బీసీలలో ఉన్న అన్ని కులాలకు సబ్సిడీతో కూడిన టూల్ కిట్స్ ఇస్తామని చెప్పిన హామీలు నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బచ్చన బోయిన దేవేందర్ యాదవ్, సుర్వి రాజు గౌడ్, దాసోజు వెంకటాచారి, వంగరి రఘు, ఉప్పాగుల గిరిబాబు, కట్కూరి వెంకటేశం, బూస శ్రీను, గంజి సునీల్, సురభి లింగస్వామి, సంగిశెట్టి లక్ష్మి నారాయణ, బుగ్గ రాములు, బద్దం యాదయ్య, నర్రి నరసింహ, కట్కూరి శ్రీకాంత్, మంజునాథ్ రెడ్డి, చెరుకుపల్లి రాజు, కోగూరు శ్రవణ్, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు .





# దైవ దర్శనానికి వెళ్లి వచ్చేసరికి... ఇంటిని లూటి చేసిన దొంగలు

**✻ 15 తులాల నగలు, 1.50 లక్షల నగదు చోరీ**



**మిర్యాలగూడ, జనవరి 07,( ప్రజాజ్యోతి ):** కుటుంబంతో కలిసి దైవ దర్శనానికి వెళ్లి వచ్చేసరికి... గుర్తుతెలియని దుండగులు ఇంట్లో నగలు, నగదు అపహరించకపోయిన సంఘటన మిర్యాలగూడ పట్టణంలోని కృష్ణ మానస కాలనీలో మంగళవారం వెలుగు చూసింది. పోలీసులు బాధితుల కథనం మేరకు కృష్ణ మానస కాలనీ నివాసి అయిన పందిరి వేణు తన కుటుంబ సభ్యులతో కలిసి ఈనెల 5వ తేదీన తిరుపతి దైవ దర్శనానికి వెళ్లారు. మంగళవారం తెల్లవారుజామున ఇంటికి చేరుకున్న వారు మెయిన్ డోర్ తాళం తెరిచి ఉండటంతో అవాక్కయ్యారు. లోనికి వెళ్లి చూడగా పడకగది తలుపులు పగలగొట్టిన గుర్తు తెలియని దుండగులు సుమారు 15 తులాల బంగారు, వెండి వస్తువులను, లక్ష యాభై వేల రూపాయలు నగదును అపహరించుకుపోయినట్లు గుర్తించారు. ఈ విషయంపై రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. క్లూస్ టీం ను రప్పించి సంఘటనా స్థలంలో ఆధారాలు సేకరించారు. నిందితులను త్వరలోనే పట్టుకుంటామని రూరల్ ఎస్సై లోకేష్ తెలిపారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి: సిఐ రఘువీర్ రెడ్డి

**నాగారం జనవరి 07 ప్రజా జ్యోతి.** నిబంధనలు అతిక్రమించి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు అని వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి అని నాగారం సర్కిల్ సిఐ రఘువీర్ రెడ్డి అని అన్నారు. మంగళవారం జిల్లా ఎస్పీ,డీఎస్పీ ఆదేశాల మేరకు సూర్యాపేట- జనగాం జాతీయ రహదారి 365 బి పై నాగారం మండల కేంద్రం నాగారం పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేసి మాట్లాడుతూ వాహనదారులు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి. ఎవరూ కూడా నిబంధనలు అతిక్రమించి అతివేగంగా ప్రమాదకరమైన డ్రైవింగ్ చేస్తూ మద్యం సేవించి రాంగ్ రూట్లో వెళ్లిప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని సూచించారు.భద్రత నియమాలు పాటించకుండా రోడ్డు ప్రమాదాలకు గురి అయితే తమ కుటుంబాలు పరిస్థితి ఏ విధంగా ఉంటుందో అర్థం చేసుకోవాలని ఆలాంటి పరిస్థితులు రాకుండా ఉండాలంటే రోడ్డు భద్రత నియమాలు పాటించడం ద్విచక్ర వాహనాలు నడుపుతున్నప్పుడు ఎలిమెంట్ ధరించడం ముఖ్యమని సూచించారు. రోడ్డు నియమ నిబంధనలు పాటించకుండా ఎవరైనా ఉన్నట్లయితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జమీందారు వల్కి వెంకన్న , సిబ్బంది వీరన్న సైదులు, రాము ,నరసింహారావు , పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# మహమ్మారి విజృంభించక ముందే అప్రమత్తంగా ఉందాం...!

- ఎమ్మెల్యే బిఎల్ఆర్
- హెచ్ఎం పి వీ వైరస్ వ్యాప్తి అరికట్టడంపై అవగాహన సదస్సు
- పాల్గొన్న డాక్టర్లు, ఉపాధ్యాయులు,ప్రభుత్వ ఉద్యోగులు



**మిర్యాలగూడ,జనవరి 07,( ప్రజాజ్యోతి ):** ప్రపంచాన్ని వణికించిన కరోనా వైరస్ ... ప్రభావం నుండి కోలుకోకముందే... మరో వైరస్ హెచ్ఎం పి వీ విజృంభించక ముందే అప్ర మొత్తంగా ఉందామంటూ పిలుపునిచ్చారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మిరెడ్డి ( బిఎల్ఆర్ ).వైరస్ వ్యాప్తి చెందకుండా చేపట్టాల్సిన చర్యలు, తీసుకోవలసిన జాగ్రత్తల పై మంగళవారం పట్టణంలోని ఏ ఆర్ సి ఫంక్షన్ హాల్ లో సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ తో కలిసి ప్రభుత్వ, ప్రవేట్ డాక్టర్లు , వైద్య ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు, ఉద్యోగులతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా లాంటి విపత్కర పరిస్థితులతో ప్రజల జీవనశైలి అస్తవ్యస్తంగా మారిందన్నారు . తిరిగి అదే చైనాలో మొదలైన కొత్త వైరస్ హెచ్ఎంపి వీ అతి త్వరగా వ్యాప్తి చెందుతూ రెండు రోజులుగా దేశం లో,తెలంగాణ రాష్ట్రంలో కూడా కేసులు వెలుగు చూస్తుండటంపై ప్రజల్లో ఆందోళన వ్యక్తం అవుతుందని అన్నారు. ఈ నేపథ్యంలో వైరస్ పై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఈ వైరస్ అంత ప్రమాదకరమైంది కాదని నిపుణులు పేర్కొంటున్నప్పటికీ, త్వరగా వ్యాప్తి చెందే లక్షణం ఉంటుందని ముఖ్యంగా చిన్నపిల్లలు వృద్ధులు వైరస్ బారిన పడే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులను అప్రమత్తం చేయాలని కోరారు. డాక్టర్లు వైద్య సిబ్బంది గ్రామాలలో శిబిరాలు ఏర్పాటు చేసి వైరస్ వ్యాప్తి చెందకుండా చేపట్టాల్సిన విషయాలపై ప్రజలను అప్రమత్తత చేయాల్సిన అవసరం ఉందన్నారు. పాఠశాలలు సంక్షేమ వసతి గృహాలు గురుకులాలలో విద్యార్థుల సమూహం ఎక్కువగా ఉంటుందని అందువలన గతంలో కరోనా వచ్చినప్పుడు ఏ విధంగా జాగ్రత్తలు వహించారో అదే రకంగా కొత్త వైరస్ రాకముందే తగిన జాగ్రత్తలు తీసుకునేలా విద్యార్థులను అప్రమత్తం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సామూహిక గుంపులలో ఉండకుండా తగు దూరం పాటించటం, దగ్గు, ఫ్లూ వంటి లక్షణాలు ఉన్న వారిని గుర్తించి సకాలంలో వైద్య చికిత్స అందజేయటం, మాస్కులు ధరించటం, బయటికి వెళ్లి వచ్చిన ప్రతిసారి సబ్బు లేదా ఆల్కహాలిక్ శానిటైజర్లు వినియోగించడం చేపట్టేలా విద్యార్థులను, ప్రజలను అప్రమత్తం చేయాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. ప్రభుత్వం 200 రెట్లు ఎక్కువగా పెంచిన మెనూ ప్రకారం ఆహారం అందజేయటం వలన విద్యార్థుల్లో పౌష్టికాహారం సక్రమంగా అంది రోగ నిరోధక సామర్థ్యం పెరుగుతుందని అన్నారు. సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు వైద్యులు సంక్షేమ వసతి గృహాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని కోరారు. కొత్త వైరస్ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కరపత్రాలను విడుదల చేశారు. ప్రబలిన తర్వాత ఇబ్బంది పడటం కంటే రాకుండా ముందస్తు చర్యలతో కట్టడి చేయడమే మేలని ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు, మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# రైస్ మిల్లుల కాలుష్యం నుండి ప్రజలను కాపాడాలి



**✻ రైస్ మిల్లులపై కలెక్టర్ పొల్యూషన్ బోర్డ్ అధికారులకు ఫిర్యాదు**

**✻ పర్యావరణానికి హాని కలిగించే మిల్లులను వెంటనే మూసివేయాలి**

**✻ రైతు సంఘం సూర్యపేట జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్**

**కోదాడ టౌన్, జనవరి 7 (ప్రజా జ్యోతి):** రైస్ మిల్లుల నుంచి వెలువడే కాలుష్యం నుండి తమను కాపాడాలని కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని తమ్మర ,లక్ష్మీపురం కాలనీ ప్రజలు మంగళవారం సూర్యాపేట జిల్లా కలెక్టర్, నల్గొండ పొల్యూషన్ బోర్డు అధికారులను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్ మాట్లాడుతూ కోదాడ,ఖమ్మం జాతీయ రహదారిని అనుకోని వున్నా శ్రీ లక్ష్మీ శ్రీనివాస, రాధాకృష్ణ, రాజ్యలక్ష్మి, శ్రీ లక్ష్మీ శ్రీనివాస ఇండస్ట్రీ, పార్ బాయిల్డ్ రైస్ మిల్లుల నుంచి మురుగునీరు, బూడిద వ్యర్థ పదార్థాలతో తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని శ్వాస కోస సమస్యలు తలెత్తుతున్నాయని అదేవిధంగా రోడ్డుపై వెళ్లే వాహనదారులు బూడిద కళ్ళలో పడి అనేక ప్రమాదాలు చోటుచేసుకున్నాయని తెలిపారు. తాము మిల్లుల యజమానులను కలిసి ఎన్నిసార్లు విన్నవించిన సమస్యను పరిష్కరించడం లేదన్నారు. కావున అధికారులు కలుగజేసుకొని వెంటనే స్పందించి మిల్లులను మూసి వేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బొల్లు ప్రసాద్, సిరిపురపు హేమ, సట్టు వీరస్వామి, వెలిదే పద్మ, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ రైతులను మోసం చేస్తుంది

**చిలుకూరులో మాట్లాడుతున్న జానకి రామాచారి**



చిలుకూరు జనవరి 7 (ప్రజా జ్యోతి):ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలు చేసి వాటిని అమలు చేయకుండా రైతులను మోసం చేస్తుందని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అక్కినపల్లి జానకి రామాచారి అన్నారు. మంగళవారం చిలుకూరులో జరిగిన ఆ పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. రూ. 2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం నేటి వరకు రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయలేదని అన్నారు. రైతుబంధు ఎకరానికి రూ. 15 వేలు ఇస్తామని చెప్పి నేడు రూ. 12 వేలు ఇస్తామని ప్రకటించారని మండిపడ్డారు. ఆ డబ్బులు కూడా నేటి వరకు రైతుల ఖాతాలో వేయలేదని, ఏడాది రెండు పంటలకు ఒకేసారి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఏ హామీని కూడా సక్రమంగా అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న విధానాలపై బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో దశల వారి ఉద్యమాలు చేపట్టనున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అంబాల వెంకటి, సహకార సంఘం చైర్మన్ అలసకాని జనార్ధన్, పార్టీ జిల్లా, మండల నాయకులు కస్తూరి నర్సయ్య, దొడ్డ సురేష్ బాబు, బట్టు శివాజీ, షేక్ జానీమియా, కోడారు బాబు, కుర్ర అచ్చయ్య, తాళ్లూరి శ్రీను, కొండ అన్నపూర్ణ, షేక్ పాషా, మంకెన శ్రీను, ఉపేందర్, కొండా ఉదయ్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న హెడ్ కానిస్టేబుల్ కు సన్మానం



తిరుమలగిరి జనవరి 7 (ప్రజా జ్యోతి):తిరుమలగిరి పోలీస్ స్టేషన్లో గత కొంతకాలంగా విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ ఆనంద్ భాస్కర్ బదిరిపై రాచకొండ కమిషనరేట్ పరిధిలోకి బదిలీపై వెళ్తున్న సందర్భంగా మంగళవారం నాడు తిరుమలగిరి ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో సిబ్బంది శాలువాతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్న ప్రతి ఉద్యోగికి బదిలీ తప్పనిసరి అని అన్నారు సక్రమంగా నిర్వహించి అధికారులతో పాటు ప్రజల మనలను పొందాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రమేష్ రాథోడ్ , సైదులు, నర్సిరెడ్డి, విజయ్, మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మేధావుల సంఘీభావ సభకు తరలిరావాలి

* ఈనెల 11న జరిగే మేధావుల సంఘీభావ సభను విజయవంతం చేయాలి
* మేధావుల సంఘీభావ సభ కరపత్రం ఆవిష్కరణ
* ఎం ఈ ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి కత్తి వెంకటేశ్వర్లు మాదిగ



**కోదాడ టౌన్ ,జనవరి 7 (ప్రజా జ్యోతి):** ఎస్సీ వర్గీకరణ అమలుకై ఈనెల 11న హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే మేధావుల సంఘీభావ సభను విజయవంతం చేయాలని మాదిగ ఉద్యోగుల సమాఖ్య జాతీయ ప్రధాన కార్యదర్శి కత్తి వెంకటేశ్వర్లు మాదిగ పిలుపునిచ్చారు. మంగళవారం కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్డుల గల అంబేద్కర్ విగ్రహం వద్ద సంఘీభావ సభకు సంబంధించిన కరపత్రాలను ఉద్యోగ సంఘ నాయకులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. ప్రొఫెసర్ కాశీం అధ్యక్షతన మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొనే ఈ కార్యక్రమంలో మాదిగ ఉద్యోగులంతా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏపూరి పర్వతాలు, పిడమర్తి సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు చేకూరి రమేష్, బోల్లి కొండ కోటయ్య, నందిగామ ఆనంద్, పులి నరసింహారావు, మాదాసు బాబు, గంధం బుచ్చారావు, బొడ్డు హుస్సేన్, అక్షపతి, సైదులు, వెంకటేశ్వర్లు, ఏపూరి రాజు, గుండెపంగు రమేష్, ఏపూరి సత్యరాజు, సోమ పంగు గణేష్, కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు అడిగితే దాడులు చేస్తారా?

* బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా

**తుంగతుర్తి, జనవరి 7, (ప్రజా జ్యోతి):** ప్రజా సమస్యలు అడిగితే దాడులు చేస్తారా అని బీజేపీ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా అన్నారు. మంగళవారం తుంగతుర్తి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...బీజేపీ ప్రజా సమస్యలపై దశల వారిగా ఉద్యమం మొదలు పెట్టింది అని, ఎన్నికల సమయంలో రైతుల వడ్డీలు ఇచ్చే, విధంగా, బీసీ, బందు, ప్రకటించింది అన్నారు. ఎంపీ వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పినప్పటికీ పోలీసులు అడ్డం పెట్టుకొని రాష్ట్రంలో అధికారంలో ఉన్న అనే అహంకారంతో వ్యవహరిస్తుందని అన్నారు. దేశంలో అనేక చోట్ల బిజెపి అధికారంలో ఉన్నదని బిజెపి శ్రేణులు కూడా తొందరపడితే కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నాయకులను రక్షించడం ఎవరివల్ల కాదన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గాజుల మహేందర్ కత్తుల నరేష్ అంబటి రమేష్ ఉప్పుల లింగయ్య నారాయణదాసు పందు బొంకురి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# నలుగురు బంగారు ఆభరణాల దొంగల అరెస్టు




**కోదాడ టౌన్, జనవరి 7 (ప్రజాజ్యోతి):** విలువైన బంగారు ఆభరణాలు చోరీ చేస్తున్న నలుగురు దొంగలను మునగాల పోలీసులు అరెస్టు చేశారు. కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. మునగాల మండలం పరిధిలోని బరాఖత్ గూడ గ్రామంలో గత ఏడాది ఫిబ్రవరి 2వ తారీఖున గుండు కళావతి ఇంటి తాళం పగలగొట్టి దొంగతనం జరిగింది.12వ తారీఖున గుండు కళావతి మునగాల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు విచారణలో కొనసాగుతుందని తెలిపారు. ఇదే క్రమంలో మంగళవారం ఉదయం 6 గంటల సమయంలో మునగాల మండల పరిధిలోని జాతీయ రహదారిపై మెద్దుల చెరువు స్టేజి వద్ద మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ తన సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా సూర్యాపేట నుండి కోదాడ వైపుకు వెళుతున్న ఒక లారీని తనిఖీ చేయగా లారీలో డ్రైవర్ ప్రక్కన నలుగురు వ్యక్తులు అనుమానస్పదంగా కనిపించడంతో వారిని అదుపులోకి తీసుకొని విచారణ చేసినట్లుగా తెలిపారు. విచారణలో భాగంగా గుంటూరు జిల్లాకు చెందిన ఏ 1 నిందితుడు షేక్ బాబావలి, మహబూబ్నగర్ జిల్లాకు చెందిన ఏ 2 వడ్డే ప్రవీణ్ కుమార్, మహబూబ్నగర్ జిల్లాకు చెందిన ఏ 3 సిరికొండ మహేష్, నల్లగొండ జిల్లా కేతపల్లి మండలానికి చెందిన ఏ 4 నిందితుడు ఉర లింగయ్య గుర్తించినట్లుగా తెలిపారు. వీరి వద్ద ఉన్న బ్యాగు తనిఖీ చేయగా బ్యాగులో బంగారు ఆభరణాలు పురాతనమైన పంచలోహ దేవుని విగ్రహాలు ఉన్నాయి వాటిని గుర్తించి స్వాధీనం చేసుకుని నలుగురు నిందితులను పోలీస్ స్టేషన్కు తీసుకువెళ్లి పూర్తిస్థాయిలో విచారణ చేయగా విచారణలో భాగంగా నలుగురు నిందితులు కలిసి 2024వ సంవత్సరంలో ఫిబ్రవరి నెలలో బరకత గూడెంలో దొంగతనానికి పాల్పడి మూడున్నర తులాల బంగారం 20వేల రూపాయలు దొంగతనం చేసి ఒప్పుకున్నట్లుగా తెలిపారు .నలుగురు కలిసి వరంగల్ జిల్లా మామునూరు మండల పరిధిలోని దొంగతనానికి పాల్పడ్డారని, బాబావాలి ,లింగయ్య ఇద్దరు కలిసి నల్గొండ జిల్లా నకిరేకల్ కేతపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు దొంగతనాలు చేశారని తెలిపారు. లింగయ్య తన గ్రామస్తులు రాచురి వెంకన్నతో కలిసి తిప్పర్తి పరిధిలోని పంచలోహ విగ్రహాలు దొంగతనం చేసినట్లుగా తెలిపారు. బాబావాలి, తయబ్, పవన్ కుమార్, లింగయ్య, నరేషులు అయిదుగురు కలిసి వరంగల్ జిల్లా రఘునాథపల్లి పీఎస్ పరిధిలో ఒక దొంగతనానికి పాల్పడ్డట్టుగా, బాబావలి మహేష్ ఇద్దరు కలిసి ఖమ్మం పట్టణంలోని దొంగతనకి పాల్పడ్డాడుగా తెలిపారు నరేష్ ఇద్దరు కలిసి తిరుపతి జిల్లా చంద్రగిరి పిఎస్ పరిధిలో ఒక దొంగతనానికి పాల్పడినట్లుగా ఒప్పుకున్నట్లుగా తెలిపారు. పట్టుబడ్డ దొంగల నుండి మునగాల పిఎస్ పరిధిలో మూడున్నర తులాల బంగారం కేతపల్లి పీఎస్ పరిధిలో నాలుగు తులాల బంగారం, తిరుపతి జిల్లా చంద్రగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో 12.50 తులాల బంగారం, వరంగల్ జిల్లా రఘునాథపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చేత గడియారం, తిప్పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు పంచలోహ పురాతన విగ్రహాలను స్వాధీనం చేసుకుని నలుగురుని అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లుగా తెలిపారు ఈ గ్యాంగును పట్టుకోవడంలో కీలకంగా వ్యవహరించిన సిసిఎస్ సిఐ ఎం శివకుమార్ , హెచ్ సి సిహెచ్ వెంకన్న, హెచ్ సి సి హెచ్. శ్రీనివాస్ ,హెచ్ సి ఎం .గురుస్వామి ,మల్లేష్ ఆనంద్ ,సతీష్ లను జిల్లా ఎస్పీ అభినందించినట్లుగా డిఎస్పీ తెలిపారు. మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ కు వారి సిబ్బందికి రివార్డులు ఇవ్వనట్లుగా.

# అంబేద్కర్ వాదులపై ఇష్టానుసారంగా మాట్లాడితే నాలుకలు కోస్తాం

* జర్నలిస్ట్ విఠల్ తన మాటలను ఉపసంహరించుకోవాలి
* లేదంటే కోర్టుకు ఈడుస్తాం
* విఠల్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి
* జాతీయ మాల మహానాడు నేషనల్ స్టీరింగ్ కమిటీ మెంబర్ గోలి సైదులు
* మాల మహానాడు ఆధ్వర్యంలో విఠల్ పై డిఎస్పి కి ఫిర్యాదు



**నల్లగొండ, జనవరి 7 (ప్రజా జ్యోతి)** అంబేద్కర్ వాదులపై ఎవరైనా ఇష్టానుసారంగా మాట్లాడితే నాలుకలు కోస్తామని జాతీయ మాల మహానాడు నేషనల్ స్టీరింగ్ కమిటీ మెంబర్ గొలి సైదులు హెచ్చరించారు. జర్నలిస్టు విఠల్ అంబేద్కర్ వాదులను అవహేళన చేస్తూ మాట్లాడడం పట్ల జాతీయ మాల మహానాడు నేషనల్ స్టీరింగ్ కమిటీ మెంబర్ గోలి సైదులు ఆధ్వర్యంలో మంగళవారం డిఎస్పి శివరాం రెడ్డికి ఫిర్యాదు చేశారు. అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన దళిత సంఘాల నాయకుల సమావేశంలో సైదులు మాట్లాడారు.ఆగస్టు ఒకటవ తేదీన ఎస్సీ వర్గీకరణ విషయం పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ మాల సంఘాలు, మాల అనుబంధ సంఘాలు అన్ని కలిసి సుప్రీంకోర్టు సూచనల ప్రకారం కాకుండా రాజ్యాంగబద్ధంగా, శాస్త్రీయబద్ధంగా, ఎంపరికల్ డాటా తీసుకోని వర్గీకరణ జరపాలని మాల సంఘాలు అన్ని కోరుతున్నాయని పేర్కొన్నారు. అయితే ఎస్సీ వర్గీకరణ కావాలని పోరాటం చేస్తున్న మందకృష్ణ మాదిగకు బీసీ సామాజిక వర్గం నాయకులు మద్దతు తెలుపుతున్నట్టు ఒక బూచిని చూపించి జర్నలిస్టు విఠల్ తన నోటికి వచ్చినట్టు ఇష్టానుసారంగా మాట్లాడడం పట్ల మండిపడ్డారు. సామాజిక తెలంగాణ ద్రోహులు, న్యాయాన్ని దోచుకుంటున్న స్మగ్లర్లు, రాజ్యాంగ వ్యతిరేక శక్తులు, ప్రజాస్వామ్య వ్యతిరేక మాఫియాలంటూ, అనుచితల వ్యాఖ్యలు చేసి ఎస్సీ వర్గీకరణ ను వ్యతిరేకిస్తున్న వారందరినీ సామాజిక బహిష్కరణ చేస్తున్నట్టు మాట్లాడడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వని పేడ్ ఆర్టిస్టుగా మాట్లాడిన విఠల్, ప్రభుత్వం మారాక ఏ పనులు లేకుండా ఉండి ఇప్పుడు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి దగ్గర కూలిగా పని చేస్తున్నట్లుగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. మాలల పట్ల మాట్లాడిన అవాంఛనీయ మాటలను ఖండిస్తున్నామని పేర్కొన్నారు. తను చేసిన ఆరోపణలను నిజం చేయకపోతే, నిరూపించకపోతే దళిత సామాజిక వర్గం ఊరుకునే ప్రసక్తి ఉండదని హెచ్చరించారు.నేడు మాల సామాజిక వర్గాన్ని దూషించినట్టు రేపు మరొక దళిత సామాజిక వర్గాన్ని దూషించే ప్రయత్నం చేస్తాడని, తన కుల అహంకారంతో మాట్లాడినటువంటి మాటలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే పరువు నష్టం దావా వేసి తనని కోర్టుకు ఈడ్చే ప్రయత్నాలు కచ్చితంగా చేస్తామని హెచ్చరించారు. డిసెంబర్ ఒకటో తేదీన జరిగిన మాలల సింహగర్జన సభలో ఏ ఒక్క వ్యక్తి కూడా ఎస్సీ వర్గీకరణ వద్దు అని చెప్పలేదని, రాజ్యాంగబద్ధంగా చేయాలని డిమాండ్ చేసినట్లు పేర్కొన్నారు. జర్నలిస్టుగా పనిచేస్తున్న విఠల్ ఉద్యమాలను నడిపి ఏదో ఉద్ధరించాలని చెప్పు కుంటూ పబ్బం గడుపుతున్న పరిస్థితి కనబడుతుందని, ఏ స్వార్థం లేకుండా ఎవరి ఆలోచన విధానానికి వాళ్లు వారి జాతుల పట్ల చేస్తున్న ఉద్యమాలను తప్పుగా చిత్రీకరించడం బాధాకరమైన విషయం కనుక దళిత సామాజిక వర్గాన్ని కించపరిచిన మాటలను అంబేద్కర్ వాదులంతా ఖండించాలని పేర్కొన్నారు.విఠల్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు బోగారి విజయ్ కుమార్, మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు అద్దంకి రవి, కునయాదయ్య, గండమల్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ సప్లై హామీలీల నిరసన, అరెస్ట్ చేసిన కోదాడ పట్టణ పోలీసులు



**కోదాడ టౌన్ ,జనవరి 7 (ప్రజా జ్యోతి):** సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని ఉన్న, వ్యవసాయ మార్కెట్ కమిటీలోని, ఎం ఎల్ సి పాయింట్ వద్ద, సివిల్ సప్లై హమాలి కార్మికులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో, గత ఏడు రోజుల నుంచి నిరవధిక సమ్మె చేపట్టారు. పెంచిన హమాలి రేట్లను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ.. సివిల్ సప్లై కార్మికులు నిరసన చేపట్టారు.

ఈ నేపథ్యంలో నిత్యం పని చేసే హమాలీలని కాకుండా, ఇతర రాష్ట్రాల నుండి కూలీలను తీసుకొచ్చి, లారిలోకి లోడింగ్ చేయడాన్ని అడ్డుకున్నారు. దీంతో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, సివిల్ సప్లై హమాలీలను కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో హామిలీలు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం హమాలి కూలీలపై చిన్న చూపు చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాలు ఏ విధంగా అయితే హమాలీ రేట్లను ఇచ్చారో అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదేవిధంగా, కొనసాగించాలని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ప్రజాజ్యోతి

బుధవారం,8 జనవరి 2025

# హమాలీ కార్మికుల నూతన వేతన జీఓను వెంటనే అమలు చెయ్యాలి



జనార్ధన్,ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దీక్షలో మాట్లాడుతున్న జనార్దన్

**ఆలేరు, జనవరి 07(ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో సివిల్ సప్లయ్ గోదాంలలో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు రెండు సంవత్సరాలకు ఒకసారి జరగాల్సిన నూతన రేట్ల ఒప్పందం సంవత్సరం దాటిన క్వింటాలుకు 26 నుంచి 29 రూపాయలు పెంచిన కూడా అమలు జీఓ ను విడుదల చేయకుండా కాలయాపన చేస్తున్న ప్రభుత్వాన్ని ఐ ఎఫ్ టి యు తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనార్ధన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అక్టోబర్ 4 ,2024 న జరిగిన చర్చలో కుదిరిన ఒప్పందం ను జనవరి 1 2025 నుంచి అమలు చేయాలని దానికి భిన్నంగా నేటికీ ఆ ఒప్పందాన్ని అమలు చేయకుండా నిర్లక్ష్యం చేయడమంటే హమాలీ కార్మికులు చేస్తున్న శ్రమను గుర్తించక పోవడమే కాకుండా హమాలీ కార్మికుల శ్రమను దోచుకోవడమేనని స్పష్టం చేశారు.ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, గడ్డం నాగరాజు లు మాట్లాడుతూ,హమాలీ కార్మికుల ఎగుమతి దిగుమతి లేకుండా ఏ ఒక్క వస్తువు కదలదని,మొత్తం అస్తవ్యస్తం అవుతుందని అన్నారు.వివిధ రంగాలలో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు నేటికీ సంక్షేమ బోర్డు ను ఏర్పాటు చేయకపోవడం అన్యాయం అని అన్నారు.పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హమాలీ కార్మికులకు కూలీ రేట్లతో పాటు,అన్ని రకాల చట్టబద్ధ హక్కులు,సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్, పీ వై ఎల్ జిల్లా నాయకులు ఇక్కిరి శ్రీనివాస్,హమాలీ కార్మికులు పల్లె శ్రీనివాస్,గజరాజు సంపత్ కుమార్, బర్మ ఉప్పలయ్య,వగ్గు వెంకటేష్, పల్లె వెంకటయ్య,గజం వెంకటేష్, దడిగ కృష్ణ, కె.యాకుబ్, బి.చంద్రయ్య,ఎన్.శ్రీశైలం, ఏ.కుమార్, బి.సంపత్, సంతోష, పరుశురాములు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కుల కోసం పోరాడుతున్న మమ్మల్ని అరెస్టు చేయడం అప్రజా స్వామీకం

* హమాలి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి... శ్యామ్ సుందర్




**తుంగతుర్తి, జనవరి 7, (ప్రజాజ్యోతి):** హమాలి కార్మికుల సమస్యలతో పాటు,పెంచిన కూలీ రేట్ల జీవో ను అమలు చేయాలని గత కొన్ని రోజులుగా సివిల్ సప్లై కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న మమ్మల్ని పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమనీ, దీనిని ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని సివిల్ సప్లై హమాలి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొంకూరి శ్యామ్ సుందర్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో అరెస్టు అయిన సందర్భంగా మాట్లాడారు. సివిల్ సప్లై హమాలీలకు కమిషనర్ మధ్య లో జరిగిన ఒప్పందంలో భాగంగా పెంచిన కూలిరేట్లను అమలు చేయాలని శాంతి యుతంగా సమ్మె చేస్తున్న హమాలీలను పోలీసులు చేయడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు బీహార్ కూలీలతో సివిల్ సప్లై అధికారులు పనిచేయించడం పట్ల విచార వ్యక్తం చేశారు. తరతరాలుగా జీవనోపాధిగా హమాలి వృత్తిని చేపట్టి జీవనోపాధిని పొందుతున్నామని తెలిపారు . ఇప్పటికైనా అధికారులు స్పందించి పెంచిన కూలి రేట్ల జీవోలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై దాడులు సమంజసం కాదు



**నాంపల్లి,జనవరి,07(ప్రజా జ్యోతి):** బీజేపీ రాష్ట్ర కార్యాలయం పై కాంగ్రెస్ యూత్ కార్యకర్తలు దాడి చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీజేవైఎం మండల అధ్యక్షుడు నాంపల్లి సతీష్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన ప్రసంగించారు. ఈ దాడికి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ బాధ్యత వహిస్తూ సమాధానం చెప్పాలని కోరారు. కార్యాలయాలపై రాళ్లు, కోడిగుడ్లు వేయడం ప్రజాస్వామ్యంలో సమంజసం కాదన్నారు. కార్యాలయం పైన దాడికి పాల్పడ్డ కాంగ్రెస్ పార్టీ యూత్ కార్యకర్తలను అరెస్టు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## నేడే నేషనల్ హెల్త్ మిషన్ న్యూఢిల్లీ ఐఏఎస్ అధికారుల బృందం పర్యటన

డాక్టర్. శ్రీవాణి

**భూదాన్ పోచంపల్లి, జనవరి 07 (ప్రజాజ్యోతి)** మండల పరిధిలోని పోచంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీలోని ముక్తాపూర్ లలో జరుగుతున్న నాన్ కమ్యేకపుల్ డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రాం అమలు తీరు పరిశీలించుటకు నేషనల్ హెల్త్ మిషన్ న్యూఢిల్లీ ఐఏఎస్ అధికారుల బృందం బుధవారం ఉదయము 08:30 నిమిషాల నుండి 11:30 నిమిషంలో రావడం జరుగుతుంది అని మండల వైద్యాధికారి డాక్టర్. శ్రీవాణి ఒక ప్రకటనలో తెలిపారు.

## ఆలేరులో సిఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసిన బిజెపి నాయకులు

* సిఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బిజెపి నాయకులు



**ఆలేరు, జనవరి 07(ప్రజాజ్యోతి):** హైదరాబాద్లోని నాంపల్లి బిజెపి కార్యాలయంపై కాంగ్రెస్ నాయకులు చేసిన దాడికి నిరసనగా మంగళవారం ఆలేరు పట్టణంలోని మంతపురి రోడ్డు చౌరస్తాలోని వివేకానంద విగ్రహం ముందు బిజెపి పట్టణ, మండల కమిటీ ఆధ్వర్యంలో రాస్తారోకో చేసి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు.ఈ సందర్భంగా బిజెపి అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలో భౌతిక దాడులకు తావులేదని,దాడులు జరిపించే కాంగ్రెస్ ప్రభుత్వం అరాచకాలకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని శ్రీనివాస్ అన్నారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నంద గంగేష్, పట్టణ ప్రధాన కార్యదర్శిలు వడ్డేమాన్ నరేందర్, కళ్లెం రాజు గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు జాంగిర్ ,జిల్లా అధికార ప్రతినిధి తునికి దశరథ, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామిటికారి కృష్ణ ,కిసాన్ మోర్చా అధికార ప్రతినిధి బందెల సుభాష్ ,జిల్లా కార్యవర్గ సభ్యులు సముద్రాల శ్రీనివాస్, సీనియర్ నాయకులు కటకం నందం, ఎలగందుల సురేష్ ,పట్టణ ఉపాధ్యక్షుడు అయిలి సందీప్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు సుక్కరాజు ,సోషల్ మీడియా దాసు మహేష్ కటకం వెంకటేష్ సుంకరి సృజన్, ఎలగందుల వెంకటేష్, భోగ శ్రీనివాస్, బైరి మహేందర్, అంకం రాజు, శంకర్, పరమణి స్వామి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ అమృత్ సింగ్ ను అభినందించిన కలెక్టర్

**నల్గొండ, జనవరి 7 (ప్రజా జ్యోతి)** ఈ నెల 2 న న్యూఢిల్లీ నోయిడా లో నిర్వహించిన వరల్డ్ పవర్ లిఫ్టింగ్ కాంగ్రెస్ ఇండియా పోటీలలో ఓపెన్ కేటగిరీ 245 కిలోల విభాగంలో నల్గొండ జిల్లా కేంద్రం లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏ ఎం సి బ్యాంక్ మేనేజర్ సాగర్ అమృత్ సింగ్ మొదటి బహుమతి పొందడం పట్ల జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సాగర్ అమృత్ సింగ్ ను అభినందించారు. మంగళ వారం సాగర్ అమృత్ సింగ్ జిల్లా కలెక్టర్ ను జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో కలిసిన సందర్భంలో వరల్డ్ పవర్ లిఫ్టింగ్ కాంగ్రెస్ ఇండియా పోటీలలో జాతీయ స్థాయిలో సాగర్ అమృత్ సింగ్ సాధించిన ఫస్ట్ ప్రైజ్ ను ఆమె బహూకరించారు.ఎస్ బి ఐ లో బ్యాంక్ మేనేజర్ గా పని చేస్తూనే పవర్ లిఫ్టింగ్ లో రాష్ట్ర, జాతీయ స్థాయిలో మెడల్స్ సాధించడం అభినందనీయమన్నారు. కాగా సాగర్ అమృత్ సింగ్ పవర్ లిఫ్టరే కాకుండా పేరిణి, భరత నాట్యం కళాకారుడు కూడా కావడం విశేషం. అంతేకాక సాగర్ అమృత్ కు 60 శాతం వినికిడి లోపం ఉంది.అయినప్పటికీ పవర్ లిఫ్టింగ్ లో అలాగే పేరిణి,భరతనాట్యం లో రాణించడం అభినందనీయమే.





## సమయ సద్వినియోగంతో సత్ఫలితాలు

**కోదాడ టౌన్, జనవరి 7 (ప్రజా జ్యోతి):** కే.ఆర్.ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల కోదాడలో ఇంటర్మీడియట్ విద్యాశాఖ మరియు హార్ట్ ఫుల్ నెస్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు రెండో రోజు హెల్ప్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ వేముల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా హార్ట్ ఫుల్ నెస్ సంస్థ సెంట్రల్ కో-ఆర్డినేటర్ కె .శివరామ ప్రసాద్ పాల్గొని సమయ సద్వినియోగం అనే అంశంపై మాట్లాడారు. ప్రణాళికతో విద్యారులు ముందుకెళ్లాలని అన్నారు. ప్రతిరోజు మన మెదడులో 70వేల ఆలోచనలు వస్తాయని,మంచివి ఉంచుకొని,మిగతావి తీసివేయాలనిఅన్నారు.కొంతసేపు చదివి,కొంతసేపు సాధన చేయాలన్నారు. అలాగే ప్రతిరోజు ధ్యానంతో ఒత్తిడిని అధిగమించ వచ్చని ఆయన అన్నారు. సమూహంలో కూడా ఏకాగ్రతను కలిగి ఉన్నప్పుడు జ్ఞాపక శక్తి పెరిగి మంచి ఫలితాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమం రేపు కూడా ఒక గంట సేపు జరుగుతుందని కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ వేముల వెంకటేశ్వర్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జి. యాదగిరి, వి .బల భీమారావు, జి.నాగరాజు, ఆర్ .రమేష్ శర్మ, యం.రత్నకుమారి,పి. రాజేష్, బి. రమేష్ బాబు,జి.వెంకన్న, పి. తిరుమల, ఎస్. గోపికృష్ణ, ఎం.చంద్రశేఖర్, సైదులు,ఎస్. కే. ముస్తఫా, ఎస్ .కే .ఆరిఫ్, ఎన్ .రాంబాబు, కె.శాంతయ్య, ఆర్. చంద్రశేఖర్, ఎస్. వెంకటాచారి, జ్యోతి, మమత, డి.ఎస్. రావు విద్యార్థులు పాల్గొన్నారు.

## వేణుగోపాల స్వామి సన్నిధిలో అయ్యప్ప స్వాముల మహా పడిపూజ



**నాంపల్లి, జనవరి,07(ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని అంగడి బజార్ లోని వేణుగోపాలస్వామి దేవాలయం సన్నిధిలో బుధవారం అయ్యప్ప స్వాములు, భక్తుల కు మహా పడిపూజ,ఇడిముడి మహా కార్యక్రమం గజ్జల కృష్ణారెడ్డి అనంతలక్ష్మి దంప తుల కుమారుడు జిల్లా కాంగ్రెస్ నాయకులు గజ్జెల శివారెడ్డి నిర్వహిస్తున్నట్లు భక్తులు తెలిపారు. పూజా కార్యక్రమం అనంతరం భక్తులకు నిత్య అన్నప్రసాద కార్యక్రమం ఉంటుందని తెలిపారు. పై కార్యక్రమాలలో అయ్యప్ప స్వాములు పాల్గొని మహ పడిపూజ, ఇడిముడి, నిత్య అన్నప్రసాద కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.